# చీకటి పాడిన వెలుతురు పాట

– శశిశ్రీ

పెరట్లో నిద్రరాక – మంచంలో పడుకుని ఆకాశంలోకి తదేకంగా చూస్తూ వుంది జానకమ్మ. పిల్లలందరూ నిద్రపోతున్నారు. బరువు బాధ్యతలుమోస్తున్న పెద్ద దిక్కుగా ఆమెకు నిద్రపట్టడం లేదు.

ఇలా యెన్నో రాత్రులు...బయట చల్లగా వెన్నెల కురుస్తోంది. గుండె లోపల నిప్పుల కుంపటి రగిలిపోతోంది.

మగ దిక్కుగా వుండిన రామమూర్తి గుండెపోటు వచ్చి హఠాత్తుగా చనిపోయాడు. ప్రయివేటు కంపెనీలో టైమ్ ఆఫీస్ గుమాస్తాగా పని చేసేవాడు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగంలో వుండగా చనిపోయివుంటే ఆ పరిస్థితి వేరుగా వుండేది. కుటుంబంలో యెవరికో ఒకరికి ఉద్యోగమైనా వచ్చేది. కానీ, ఆ అవకాశం కూడా లేకపోయింది.

రామమూర్తి చనిపోయి రెండేళ్ళు అవుతున్నాయ్. ఆయన చనిపోయిన యేడాదే పెద్దమ్మాయి మాలతి డిగ్రీ పూర్తయింది. రెండో అమ్మాయి రేవతి పదో తరగతితోనే చదువు చాలించుకుంది. ఉన్న కడగట్టువాడు–శ్రీనివాసులు చదువు కూడా అర్థాంతరంగా తొమ్మిదవ తరగతిలోనే నిలిచిపోయింది. ఇవన్నీ రామమూర్తి పోవడంతో జరిగిపోయాయి. ఈ కష్టాల కాపురం యెలా కడతేరుతుందో జానకమ్మకు పాలుపోవడం లేదు.

పెద్దమ్మాయికి పెళ్ళి సంబంధాలు రావడమే సమస్యగా మారి కూర్చుంది. పోనీ యేదైనా ఉద్యోగం వస్తుందనుకుంటే రెండేళ్ళుగా ఉద్యోగం వచ్చే సూచనలు కూడా కనిపించడం లేదు.



## చుంకీపాండే రోమియో చేష్టలు



శేర్బత్‌ఖాన్ అనే మోడల్‌తో చెడ తిరుగుతున్న చుంకీ పాండేకు కొత్త రుచులు కావల్సి వచ్చాయట. అమా కుటూర్‌కు దగ్గరవ్వాలను కునే సరికి ఆమె కాస్తా ఎం.టి.వి. ప్రోగ్రామ్ నిమిత్తం సింగపూర్ వెళ్ళ టంతో చావల్ 'వి' వటి అలీసం ద్రాపై పడింది చుంకీ దృష్టి. అయితే ఆమె ఎంచెక్కా దుబాయ్ చెక్కే సింది. చుంకీ కూడా షాపింగ్ వంకతో దుబాయ్ వెళ్ళి ఎలాగైతేనేం ఆమెను వలలో వేసుకున్నాడు.

— సత్యశ్రీ

పెళ్ళి సంబంధాలు కుదిర్చే ఆ పార్వతమ్మ తెచ్చిన సంబంధమే యిక మాలతికి శరణ్యం. వేరే మార్గం లేదు. కానీ మొదటి పెళ్ళాం చనిపోయి, యిద్దరు పిల్లలున్న రికార్డ్ అసిస్టెంట్ శేఖరానికి మాలతి నిచ్చి పెళ్ళి చేయాల్సి వస్తుందే...అని కుమిలిపోతూ వుంది జానకమ్మ.

మామూలుగా యెవరికైనా పెళ్ళి సంబంధాలు కుదిరిస్తే—పా ర్వతమ్మ తన కమీషన్ కింద రెండు వేల నూట పదహార్లు తీసుకుంటుందట. అటువంటిది తమ కుటుంబ పరిస్థితులు తెలిసినామె కావడంతో ఓ నూట పదహార్లు చాలు అంటోంది. ఆమెకైనా తమ కుటుంబంపట్ల జాలి కలిగింది—ఈ సంబంధమైనా తెచ్చిందనుకుంది.

ఆ ఆలోచనల్లోనే తెల్లారిపోయిందనేందుకు గుర్తుగా యెక్క డ్నుంచో మసీదు స్పీకర్‌లోంచి 'అల్లా' వినిపించింది. రాత్రంతా ఆలోచనల్లోనే గడిచి పోయిందని గ్రహించింది. లేచి, పక్క మంచంలో నిద్రపోతున్న శ్రీనివాసులును తట్టి లేపింది. మొహం ఆదరాబాదరా కడుక్కుని పేపర్లు వేయడానికి సైకిలెక్కిపోయాడు అతను.

అన్ని పనులూ చేస్తున్నప్పటికీ జానకమ్మ మనసు యెక్కడ్నో వుంది. ఒక భారం దించుకోబోతున్నందుకు కొద్దిగా సంతోషమనిపి స్తున్నా— మనసు మూలలో యేదో జరగరానిది జరగబోతున్నట్లూ—ఆ విషయం తెలిసీ యేమీ చేయలేక పోతున్నానా అనే అపరాధ భావం జానకమ్మలో లేకపోలేదు. ఎప్పుడూ గడియారంకేసి చూడ నన్ని చూడని జానకమ్మ, యింట్లో గోడకున్న గడియారంలోకి చూసింది. టైమెంతైందో ఆమెకు అర్థం కాలేదు.

"అమ్మాయ్ రేవతి! గంట యెంతైందమ్మా. ఈ గడియారంలో నాకేం అర్థం కావడం లేదు" అడిగింది జానకమ్మ.

"బ్యాటరీ అయిపోయి అది పనిచేయడం లేదమ్మా. పక్కింట్లో రేడియోలో ఇంగ్లీషు వార్తలు వస్తున్నాయ్. ఎనిమిది అయివుం టుంది" చెప్పింది రేవతి. టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళే వేళ కావస్తుండటంతో మాలతి చంకకింద చిరిగిన రవికను సూదిపెట్టి కుట్టుకోపోవడం గమనించింది జానకమ్మ.

"ఇటుతే నేను కుట్టిస్తా" అని పెద్దమ్మాయి నించి తీసుకుంది— వద్దని మాలతి చెప్తున్నా.

మాలతి బయటికి బయల్దేరి పోయిన అరగంటకు, తలుపు దగ్గ ర్నించే యెవరినో తిడుతూ లోపలికొచ్చింది పార్వతమ్మ చేతిలో కూరగాయల సంచితో.

ఆమెను చూస్తూనే జానకమ్మకు ప్రాణం లేచివచ్చినట్లయింది. ఆప్యాయంగా పలకరించి, మంచమేసి కూర్చోమంది. ఇంట్లోకి కేకేసి రేవతిని కాఫీ పెట్టమనింది.

లోకాభిరామాయణం ప్రారంభించిన పార్వతమ్మ యెంతకూ అసలు విషయాన్ని ప్రస్తావనకు తేడం లేదు. లోకాభిరామాయణం వినే వోపికా వోర్పూ లేకపోయినా ఆమెకు చెవి యివ్వక తప్పలేదు. కాఫీ తాగి చాలాసేపైన తర్వాత అసలు విషయాన్ని నెమ్మదిగా ప్రారంభించింది.

"మనం యేదేదో జరగాలని, అలా జరిగితే బావుండునని అను కుంటూ వుంటాం. కానీ, తానొకటి తలిస్తే—జరిగేది యింకొకటన్నట్టు చాలా విషయాలు మన చేతుల్లోనే వున్నట్లనిపిస్తుంది. తీరా చేజారి నపుడు కానీ మనకు అర్థం కాదు—మన చేతుల్లో యేమీ లేదని..." యేదో ఉపోద్ఘాతంలా తోచింది జానకమ్మకు—పార్వతమ్మ ధోరణి.

"నీవు ఏం మాట్లాడుతున్నావో నాకర్థం కాడం లేదు పార్వతమ్మ. ఇంతకు నిన్న నీవు చెప్పిన పెళ్ళి సంగతి యేం చేశావు" పార్వ తమ్మ నోట యే చేదునిజాన్ని వినాల్సి వస్తోందన్న భావం జానకమ్మ మాటల్లో ధ్వనించింది.

"ఆ విషయమే చెప్పాలని కదమ్మా వచ్చినాను. కానీ, యేం చెప్పను. ఎలా చెప్పను. ఆ వెధవ సచ్చినోడు యింకోచోట చేసుకుంటున్నాడు" అని కాసేపు ఆగి, తిరిగి పార్వతమ్మే అనింది. ఎవర్నో కట్టుకోడం లేదు. తాను పనిచేస్తున్న కాలేజీలో సుబ్బయ్య అనే అటెండర్ వుండేవాడ్లే. వాడు ఆ మధ్య గుండె పోటు వచ్చి సచ్చినాడు. భర్త ఉద్యోగం భార్యకొచ్చింది. దానికి ఇపుడు మొగుడు కావాల్సి వచ్చింది. ఇదే సందనుకుని శేఖరం వ్యవహారం నడిపి, ఇపుడు దాన్నే కట్టుకుంటానంటున్నాడు. పార్వతమ్మ చెప్తున్న ప్రతి వాక్యం సూదుల్లా గ్రుచ్చుకోసాగాయి జానకమ్మకు.

"మరి మా సంబంధానికి యెందుకు కబురు తెచ్చావు?" కాస్త అసహనం, కోపం పార్వతమ్మ మాటల్లో ధ్వనించింది.

"వాడు చెప్తేనే కదమ్మా నేను నీతో మాట్లాడాను. ఈమధ్య వాడి మనసు మారిన సంగతి నాకు మాత్రం యెలా తెలు స్తుంది. అయినా మన అమ్మాయికి యేం తక్కువైందని, ముక్కు వంకరుందా... కాలు వంకరుందా...నీవు కొంచెం ఓపిక పట్టు. మంచి సంబంధమే తెస్తా...ఆ వస్తానమ్మా. అవతల కూరగాయలకు వెళ్ళాల..." అని బయటకు వెళ్ళింది పార్వతమ్మ.

అనుకున్నవి అనుకున్నట్టుగానే జరిగిపోతే అది జీవితం యెందుకు అవుతుంది. ఆ రోజు మొదలు జానకమ్మ బిడ్డల పెళ్ళిళ్ళ గురించి ఆలోచించడం మానేసింది. అసలు ఆ ఆలోచనే ఆమెకు భయాన్ని కలిగించేది.

ఎప్పుడూ సందడిగా వుండే యింటి వాతావరణం తన పెళ్ళి కారణంగానే స్తంభించి పోవడం మాలతికి కుమిలిపోయేట్లు చేస్తోందనుకుంది. ఒక వయ సంటూ వచ్చేశాక యింట్లో ఆడపిల్ల తల్లిదండ్రులకు భారంగా మారిపోతుందనేది యిప్పుడు అనుభవపూర్వకంగా తెలుస్తోందామెకు.

ఆడపిల్ల జీవితానికి అంతిమ గమ్యం పెళ్ళేనా? పర పురుషునితో పెళ్ళంటూ అయిపోతే బతుకు పండిపోయినట్లేనా...పెళ్ళి కాకపోతే

యిక స్త్రీకి యితరం యింకేం లేదా?

ఒకవేళ శేఖరంతో తన పెళ్ళి జరిగిపోయి వుంటే...ఈ ఆలోచనలు తనకు వచ్చేవి కావు, సంబంధం చెడిపోవడం తన మంచికైందనుకుంది. తన మనోభావాల్ని మరొకరితో పంచుకుంటే యెలా వుంటుంది.. .అర్థం చేసుకుని, ఉత్సాహ ప్రోత్సాహపరిచే శ్రేయోభిలాషి అయితే చాలా బాగుంటుందనిపించింది మాలతికి.

శ్రేయోభిలాషి అనగానే కుమారస్వామి గుర్తుకొచ్చాడు. ఎకనామిక్స్ లెక్చరర్‌గా వుండి, మధ్యలోనే ఉద్యోగం విడిచిపెట్టి రియల్ ఎస్టేట్స్ వ్యాపారం చేపట్టి ఈ రోజు ఈ టౌనుకంతా వన్ ఆఫ్ ది వి ఐ పి అయిపోయాడు. అతన్తో తన మనసులోని విషయం చెప్పి చూడాలనుకుంది.

అప్పుడె తానున్న చోటికొచ్చింది జానకమ్మ. కిటికీలోంచి యెటో చూస్తూ ఆలోచనా తరంగాలలో వున్న పెద్దమ్మాయిని చూసింది. ఏదైన ముఖ్య విషయం మాట్లాడవల్సి వస్తేనే అమ్మ తన గదిలోకి వచ్చేది. ఇప్పుడొచ్చింది. అంటే యేదో చెప్పడానికే వచ్చినట్లుందనుకుంది. తాను వూహించిన విధంగానే–ముఖ్య విషయంగా తన పెళ్ళి సంగతే ప్రస్తావనకు తెచ్చింది. ఎవరో దూరపు చుట్టమంటూ...పెళ్ళి ప్రస్తావనే మాలతికి వొళ్ళంతా జలదరింపచేసింది. తన మనసులో మాట స్పష్టంగా చెప్పేయాలనుకునింది. మునపటిలా అమ్మ యే సంబంధం చూసి చేసుకోమంటే శిరోధార్యమని చెప్పే స్థితిలో లేదు. అందుకే–


"అమ్మా...నీవేమనుకోవంటే, నాకోసం యిక యే పెళ్ళి ప్రయత్నాలూ వద్దు. ఆ అవసరం వుందనుకున్న రోజు నేనే చెప్తా. లేదా నేనే చేసుకొంటాను. జీవితం నేర్పిన పాఠం ఒకటే. సానుభూతి, జాలి, ఆవేదనలతో మరింత కృంగిపోవడం తప్ప ఫలితమేమీ వుండదు. బాగా ఆలోచించాను. పెళ్ళికోసం వేచి వేచి కాలాన్ని కరగదీసేకంటే జీవితంలో చేయాల్సింది చాలానే వుందనిపిస్తోంది. అమ్మా...యిక ఈ కుటుంబ బాధ్యత పూర్తిగా నేనే చూడాలనుకున్నాను. రేవతి సంగతి కూడా నేనే చూస్తాను. దానికి మంచి సంబంధం తెచ్చిపెట్టే బాధ్యత కూడా నాది..."

ఆ రోజునించి జానకమ్మ మాలతిని పెళ్ళి చేసుకోమని యేనాడూ అడిగింది కాదు. రాను రాను యింటి పెద్ద దిక్కుగా జానకమ్మ పాత్రని మాలతే తీసుకుంటున్నదనిపించింది. ఇల్లు 'అయికు' పెట్టి పదివేలు తెస్తానంటే–యెందుకు యేమిటీ అని కూడా అడిగింది కాదు జానకమ్మ.

ఈమధ్యకాలంలో మాలతిలో వచ్చిన మార్పు చూస్తుంటే, యేదో మంచే జరగబోతుందనుకుంది జానకమ్మ.

టౌన్లో ఆఫీసు తెరిచింది. తమ్ముణ్ణి పేపర్లు వేసే పని చాలించి, తన ఆఫీసులోనే పెట్టుకుంది. రాత్రిపూట ట్యుటోరియల్ చదువుకు యేర్పాటు చేసింది. ఇంట్లో కథలు, నవలలు చదువుతూ కాలక్షేపం చేస్తున్న రేవతిని, యింటర్మీడియెట్‌లో చేర్పించింది.

మాలతి ఆఫీసు తెరిచిన ఆరు నెలలకే ఆయికంలోవున్న యిల్లు వడ్డీతోసహా కట్టి విడిపించుకుంది. ఈ రోజుల్లో అందరి యిళ్ళలో సర్వ సాధారణమై కనిపించే మిక్సీ, కుక్కర్, గ్యాస్ కనెక్షన్, కూలర్, కలర్ టెలివిజన్ తమ యింట్లో కూడా క్రమంగా అమర్చుకుంది మాలతి.




**అతి ఖరీదైన పాత్ర!**

**అతి ప్రాచీనమైన, బహు అరుదైన ఇత్తడి పాత్రను ఈ మధ్య లండన్‌లో వేలం వేశారు. దానిని ఒక కోటీశ్వరుడు 2.97 మిలియన్ డాలర్లకు కొన్నాడు! ఒక గేదె ఆకారంలో ఉంటుంది పాత్ర. అది చైనాలో తయారయిన కళాఖండం. ఎంతో సుందరంగా దాన్ని తీర్చిదిద్దారు.**

ఒకరోజు–ఎప్పటిలా నిద్రలేచి, కాఫీ తాగుతోంది మాలతి. పార్వతమ్మ వచ్చింది. జానకమ్మతో యేదో కాసేపు మాట్లాడింది. ఆ తరువాత పార్వతమ్మ గురించి మాలతికి చెప్పింది. త్వరలోనే కట్టబోతున్న తమ యింటికి, సివిల్ ఇంజనీర్ గీచి యిచ్చిన ప్లాన్ చూస్తూ మాలతి తలెత్తి పార్వతమ్మను చూసింది. గతంలో కంటే వృద్ధాప్యపు ఛాయలు యెక్కువగా కనిపించాయామెలో.

"ఏం, పార్వతమ్మ మళ్ళీ యేదైన పెళ్ళి సంబంధం తెచ్చావా?" నవ్వుతూ అడిగింది మాలతి.

"నేనేం తేగలను మాలతిగారూ..." అదేదో మేరేజ్ లింక్స్ ఆఫీస్. మీరే పెట్టి మన ఊరి వాళ్ళనే కాక, చాలా దూర ప్రాంతాల వాళ్ళకీ కూడా వరుల్ని, వధువుల్ని చూసిపెట్టున్నారంటగదా..." యెంతో వినయంగా అంది పార్వతమ్మ. 'మేరేజ్ లింక్స్' అని తప్పు పలికినందుకు గలగలా నవ్వింది మాలతి.

"ఏందమ్మగారు అలా నగుతున్నారు. నేనన్న దాంట్లో యేమైనా తప్పున్నదేంటి?" అపరాధ భావన పార్వతమ్మ గొంతుకలో ధ్వనించింది.

"అబ్బే అదేం కాదు. మ్యారేజ్ లింక్స్ అనే బదులు మరోలా అంటే నవ్వాను. ఇంతకు ఏదో పనిమీద వచ్చావంది అమ్మ. ఏంటో చెప్పావు కాదు" అంది మాలతి ప్రసన్నంగా.

"మరేం లేదమ్మగారూ...మీ ఆఫీసులో స్వీపరు ఉద్యోగం వుందంట కదా. ఆ పని నాకిప్పిస్తే చక్కగా చేసుకుంటానమ్మా" ప్రాధేయపూర్వకంగా అడిగింది.

క్షణం ఆలోచించింది మాలతి. ఏ పార్వతమ్మ అయితే కేవలం కొంతకాలం క్రితం పెళ్ళి సంబంధాలు కుదిరిస్తూ బతుకు వెళ్ళదీసిందో...ఆ పార్వతమ్మ యిప్పుడు యిలా వచ్చింది కదా అనుకుంది. ఒకరకంగా నిజం చెప్పాలంటే తన జీవితంపై ప్రభావం కల్పించిందామేనే! ఏ చదువూ లేని ఆమెనే పెళ్ళి సంబంధాలు పేర్తో బతికేస్తుంటే...తాను కూడా ఆ పనినే సశాస్త్రీయంగా చేస్తే...ఆ చేస్తే అని ఆ రోజనుకుంది. ఈ ఆలోచనని తన లెక్చరర్, గురువు అయిన కుమారస్వామి కూడా బలపరిచి ప్రోత్సహించాడు. కనకే ఈ రోజు తన యీ వుచ్ఛస్థితికొచ్చిందనుకుంది.

అటువంటి పార్వతమ్మకు తన ఆఫీసులో చిరుద్యోగం కల్పిస్తేనేం! పైగా అనుభవస్తురాలు. ఆమె అనుభవం తనకు యెంతగానో వుపయోగపడే ఆస్కారం, అవకాశం వుంది కదా అనుకుంది. తన ఆలోచన తీరుకు తనకే ముచ్చటేసింది.

రెపరెప కనురెప్పలల్లారుస్తూ పార్వతమ్మను చూసింది మాలతి మేడమ్.